క్లుప్తంగా

రక్తదానం

కాగజ్‌నగర్ రూరల్: మార్వాడి యువమంచ్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని రాజ స్థాన్ భవన్‌లో రక్తదానం శిబిరం నిర్వ హించా రు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మా ట్లాడుతూ రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. రక్తదానం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. స్వచ్ఛందంగా రక్తదానం చే యడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో మార్వాడి యువమోర్చా అధ్యక్షుడు అరుణ్ లోయా, కార్యదర్శి అభిషేక్ వస్తావా, కోశాధికా రి శుభంలోయా, మురళీ జవార్, కపిల్ సోని, అశోక్‌లోయా, శివాగౌడ్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అంగారక చతుర్థి

ఆసిఫాబాద్అర్బన్: జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణవాడ గణేష్ మందిర్‌లో అంగరక చతుర్థిని పురస్కరించుకొని ఆలయంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చ కులు ఒజ్జల శిరీష్‌శర్మ, సూర్యనారాయణ శర్మ, శ్రీనివాస్‌శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అష్టోత్తర శతనామావళి, అభిషేకం, పుష్పా ర్చన, గణపతి ఉపనిశత్తులు, మంగళహారతి, మహా మంత్రపుష్పం చేశారు.

విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

కాగజ్‌నగర్ రూరల్: తెలంగాణ ఉన్నత విద్యామండలి డిగ్రీలో ప్రవేశానికి మూడో విడత ప్రవేశానికి అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవా లని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మినరసింహం తెలిపారు. జూలై 2లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల న్నారు. ఇటీవల ఇంటర్మీడియెట్ సప్లమెం టరీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వి ద్యార్థులు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పంట వివరాలు నమోదు చేయించాలి


పరిశీలిస్తున్న ఏవో రామకృష్ణ

కాగజ్‌నగర్ రూరల్: రైతులు ఏ పంటలు సాగు చేశారో వివరాలు నమోదు చేయించు కోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి రామకృష్ణ అన్నారు. మంగళవారం మండ లంలోని అంకుసాపూర్, మెట్‌పల్లి గ్రామా ల్లోని పంట చేలను పరిశీలించారు. పత్తి సాగు చేసిన రైతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పత్తి పంట సాగుకు జూలై 15 వరకు సమయం ఉందన్నారు. రైతులు ఎరువుల వాడకం తగ్గించాలని సూచించారు.

108లో ప్రసవం

వాంకిడి: మండలంలోని సిస్సర్‌గోంది గ్రా మానికి చెందిన జాదవ్ సురేఖ 108లో ప్రస వించింది. ఈఎంటీ అమ్జద్, పైలేట్ భీంరావు లు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవా రం ఉదయం 6 గంటల సమయంలో పిప్పర్ గోంది గ్రామంలోని సురేఖను 108 వాహనం లో ఎక్కించుకుని ఆసుపత్రికి తరలించే క్రమంలో పురిటి నొప్పులు ఎక్కువ అవడం తో మార్గమధ్యలో వాహనం నిలిపి డెలివరీ చేయడం జరిగిందన్నారు. తల్లి, బిడ్డలు క్షే మంగా ఉన్నారని వారిని వాంకిడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

చుక్కల దుప్పిని రక్షించిన గ్రామస్తులు

కాగజ్‌నగర్ రూరల్: అటవీ ప్రాంతం నుంచి మంగళవారం చుక్కల దుప్పి మండలంలోని కొత్తసారసాల గ్రామ శివారుకు రావడంతో కుక్కలు వెంటపడ్డాయి. వ్యవసాయ పనుల్లో ఉన్న రైతులు చూసి కుక్కలను తరిమివే శారు. అనంతరం ఫారెస్టు అధికారులకు సమాచారం ఇచ్చి వారికి అందజేశారు. ఎఫ్ఆర్ఓ రమాదేవి ఆధ్వర్యంలో ఎఫ్‌బీవో సుభాన్‌గౌరీ, వాచర్లు దుప్పికి చికిత్స చేయిం చి అటవీ ప్రాంతంలో వదిలివేశారు.

'ధర్నా చేయడం సిగ్గుచేటు'

కాగజ్‌నగర్ రూరల్: అందవెల్లి పెద్దవాగు అప్రోచ్‌రోడ్డు పనులు కొనసాగుతుండగానే మరోవైపు ఎమ్మెల్యే హరీశ్‌బాబు ధర్నా చేయడం సిగ్గుచేటని ఎంపీపీ చీపురుశెట్టి శం కరయ్య మండిపడ్డారు. మంగళవారం మండ లంలోని అందవెల్లి పెద్దవాగు శాశ్వత వం తెన స్థలాన్ని కాంగ్రెస్ నాయకులు పరి శీలిం చారు. వంతెన నిర్మాణాలకు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నిధులు మంజూరు చేయిం చారని, ప్రజలు ఇబ్బందులకు గురికావద్దని తాత్కాలిక రోడ్డు నిర్మాణాలు చేయించార న్నారు. చిన్నపాటి అసంపూర్తి పనిని ఆస రాగా చేసుకుని వంతెన వద్ద దీక్ష చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు స్వదేశ్ శర్మ, నాయకు లు పిర్సింగుల పోచన్న, మెంత్యాల సత్య నారాయణ, మహబూబ్‌ఖాన్, నాగేందర్, కిషన్, ప్రసాద్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

సిరులు కురిపిస్తున్న చెత్త

- సెగ్రిగేషన్ షెడ్లలో వర్మీ కంపోస్ట్ తయారీ
- రైతులకు కిలోల చొప్పున విక్రయం
- జీపీలకు సమకూరుతున్న ఆదాయం


కౌటాలలో వర్మీ కంపోస్టు ఎరువు విక్రయిస్తున్న అధికారులు

కౌటాల: గ్రామాల్లో ఇంటింటా సేకరించిన చెత్తను వర్మీ కంపోస్టుగా మార్చి, దానిని ప్యాకెట్లలో నింపి పంట సిరి పేరిట రైతులకు సేంద్రియ ఎరువుగా వి క్రయిస్తున్నారు. దాదాపుగా 20 క్వింటాళ్ల వర్మీ కం పోస్టును ఆయా గ్రామాల్లో తయారుచేసి అవసర మైన వారికి విక్రయిస్తున్నారు. సేంద్రియ వ్యర్థాలపై వానపాములను ప్రయోగించి వర్మీ కంపోస్ట్ తయా రు చేస్తున్నారు. కౌటాల మండలంలోని గ్రామ పం చాయతీల్లో వర్మీ కంపోస్ట్‌ను తయారు చేయించి రైతులకు రూ. 100 మూడు బస్తాను అందిస్తు న్నారు. 25 కిలోల బస్తాను రూ. 750లకు విక్రయి స్తున్నారు. దీంతో పంచాయతీలకు ఆదాయం సమ కూరుతుంది. మామూలుగా తయారు చేసే కం పోస్ట్ కన్నా వర్మీ కంపోస్ట్‌లో ఎన్నో పోషక విలువలు ఎక్కువగా ఉన్నాయని అధికారులు రైతులకు అవ గాహన కల్పిస్తున్నారు.

చెత్త నుంచి సిరులు..

ప్రభుత్వం ప్రతీ గ్రామ పంచాయతీల్లో సెగ్రిగేషన్ షెడ్డు నిర్మించి, చెత్తను సేకరించేందుకు ట్రాక్టర్లను ఏర్పాటు చేసింది. దీంతో చెత్త సమస్య తీరింది. కౌ టాల మండలంలోని 20 గ్రామ పంచాయతీల్లో చెత్త తో వర్మీ కంపోస్ట్ తయారు చేస్తున్నారు. చెత్త నుంచి సిరులు కురిపించేలా ప్రణాళిక రూపొందించి అమ లు చేస్తున్నారు. తయారు చేసిన వర్మీ కంపోస్ట్‌ను వి క్రయించి పంచాయతీలకు ఆదాయం సమకూర్చు కుంటున్నారు. ఈ ఏడాది మొత్తం 20 గ్రామ పం చాయతీల్లో 1730 కిలోల వర్మీ కంపోస్టు ఎరువు త యారు చేసి విక్రయించగా జీపీకి 51,900 ఆదా యం వచ్చిందని అధికారులు చెబుతున్నారు.

చెత్త బంగారమే..



చెత్త బంగారమైంది. తడి, పొడిచెత్తను వేర్వేరుగా అం దిస్తే మంచి ఫలితాలు ఉం టాయి. కూరగాయలు ఇతర వ్యర్థాలను ఇళ్ల వద్దే ఎరువుగా మార్చవచ్చు. ఇతర ప్లాస్టిక్, గ్లాస్ వాటిని నేరుగా అమ్ము కోవచ్చు. చెత్తను వర్మీ కంపోస్టుగా, సాధారణ ఎరువుగా మార్చి పెరటిలో మొక్కల పెంప కానికి వాడుకోవచ్చు.

– ఎస్.సాయికృష్ణ, పంచాయతీ కార్యదర్శి, కౌటాల

మంచి దిగుబడులు



వర్మీ కంపోస్ట్‌తో అనేక ఉప యోగాలు ఉన్నాయి. వర్మీ కంపోస్ట్‌ను వినియోగించ డంతో భూసారం పెరగ డంతో పాటు పంటలు దిగుబడి పెరుగుతుంది. పంట ఉత్పాదాక సామర్థ్యాన్ని పెంచడంతో పాటు పంట నాణ్యత పెరుగుతుంది. పండ్ల తోటలు, మొక్కలు, పంటలకు వర్మీ కంపోస్ట్‌ను వినియోగించాలి.

– పి.రాజేశ్, ఏవో, కౌటాల

జీపీలకు ఆదాయం



వర్మీ కంపోస్ట్‌తో రైతులకు అధిక లాభాలున్నాయి. గత మూడేళ్లుగా గ్రామ పంచాయతీల్లో చెత్త ద్వారా వర్మీ కంపోస్ట్ తయారు చేయిస్తున్నాం. ఇళ్ల నుంచి సేకరించిన తడి, పోడి చెత్తను వేరుచేసి ఎరువు తయారు చేయిస్తున్నాం. ప్రజలు చెత్త బయట వేయకుండా ఇంటి వద్దకు వచ్చే చెత్త బండిలో వేయాలని అవగాహన కల్పిస్తున్నాం.

– నస్రుల్లాఖాన్, ఎంపీడీవో, కౌటాల

బీటీ రోడ్డు పనులు పూర్తి చేయాలి


మాట్లాడుతున్న పురుషోత్తం

రెబ్బెన: రాంపూర్ గ్రామానికి వెళ్లే బీటీరోడ్డు పను లు వెంటనే పూర్తి చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపా ధ్యక్షుడు చాపిడి పురుషోత్తం డిమాండ్ చేశారు. మం గళవారం గ్రామాల్లో యూత్ సర్వేలు నిర్వహిం చారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రానికి చేరుకోవాలం టే రాంపూర్ గ్రామస్తులకు మెరుగైన రోడ్డు సౌక ర్యం లేదన్నారు. బీటీరోడ్డు మంజూరైనా.. కాం ట్రాక్టర్ పనులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్నారని అన్నారు. గత సంవత్సరం రూ. 1.4 కోట్ల నిధులు మంజూరు అయినప్పటికీ రోడ్డు పను లు చేపట్టాలేదన్నారు. ప్రజల అనారోగ్యానికి కారణం అవుతున్న డాంబర్ ప్లాంటును తొలగిం చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు చల్లూరి కృష్ణ, మండల సహాయ కార్యదర్శి తిరుపతి, యువకులు రవితేజ, రాహుల్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

వాంకిడి: మండలంలోని వాగులపై వంతెనలు, గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణాలు చేపట్టాలని డీవై ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడిసెల కార్తీక్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని నవేగూడ, తెజాపూర్, ఘాట్‌జనగాం గ్రామాల్లో పల్లె పల్లెకు డీవైఎఫ్ఐ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో నెలకొని సమస్యలపై చర్చించారు. సమ స్యలు పరిష్కరానికి కృషి చేస్తామన్నారు. నవేగూడ లో జ్యోతిబా పూలే స్టడీ సెంటర్ మంజూరైనా.. కాం ట్రాక్టర్ నిర్మించడం లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు దుర్గం నిఖిల్, వడ్లూరి శ్రీకాంత్, జాడి తిరుపతి పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి


వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్: జిల్లాలో నిబంధనలు పాటిం చని ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని మంగళవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ వెంకటేశ్ దోత్రేకు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. డీవైఎఫ్ఐ, కేవీపీఎస్ జిల్లా కార్యద ర్శులు కార్తీక్, దినకర్ మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్ప త్రులు టెస్టుల పేరుతో రోగులను దోచుకుంటున్నా యని ఆరోపించారు. చాలాచోట్ల బోర్డులపై ఉన్న డాక్టర్లు కాకుండా వేరేవారు ఉంటున్నారని తెలి పారు. జన్కాపూర్‌కు చెందిన ఐదేళ్ల చిన్నారి వైద్యం వికటించి మృతి చెందినట్లు కలెక్టర్ దృష్టికి తీసుకె ళ్లారు. కాగజ్‌నగర్‌లోనూ ఓ గర్భిణి వైద్యుల నిర్ల క్ష్యంతో మరణించిందని తెలిపారు. సంబంధిత ఆ స్పత్రులపై చర్యలు తీసుకోవాలని కోరారు. నాయ కులు నిఖిల్, శ్రీకాంత్, తిరుపతి పాల్గొన్నారు.

ఒకరిపై కేసు

కాగజ్‌నగర్ రూరల్: మండలంలోని వంజీరి గ్రామ పంచాయతీ పరిధిలోని మన్నెగూడకు చెందిన దు ర్గం లక్ష్మణ్ గుడుంబా అమ్ముతుండగా మంగళవా రం పట్టుకుని కేసు నమోదు చేసినట్లు కాగజ్‌నగర్ రూరల్ ఎస్సై సోనియా తెలిపారు. గుడుంబా అ మ్ముతున్నారనే సమాచారం మేరకు దాడి చేసి, ఐదు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నామన్నారు.

వనమహోత్సవానికి మొక్కలు సిద్ధం చేయాలి

- కలెక్టర్ వెంకటేశ్ దోత్రే


నర్సరీని పరిశీలిస్తున్న కలెక్టర్, అధికారులు

ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలో ఉపాధిహామీ పథకం కింద నిర్వహిస్తున్న నర్సరీని మంగళవారం కలెక్టర్ వెంకటేశ్ దోత్రే డీఆర్‌డీవో సురేందర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలో పెంచు కున్న మొక్కల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొక్కలు ఎండిపోకుండా, వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. త్వరలో ప్రభుత్వం నిర్వహించే వనమహోత్సవం కార్యక్రమానికి అవ సరమున్న మొక్కలు సిద్ధం చేయాలని అధికారు లను ఆదేశించారు. విత్తనాలు పెట్టినప్పుడు తప్ప నిసరిగా నీళ్లు చల్లాలని, కలుపు మొక్కలను మొద ట్లోనే గుర్తించి తొలగించాలన్నారు. నర్సరీలో తీసు కోవాల్సిన జాగ్రత్తలు సిబ్బందికి వివరించారు. మొక్క ఎదుగుదలకు జీవామృతం తగు సమయం లో అందించాలన్నారు. ఆయన వెంట డీఎల్‌పీవో ఒమర్ హుస్సేన్, ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీవో చం ద్రశేఖర్, తదితరులు ఉన్నారు.

పూర్వ ప్రాథమిక విద్యనందించడమే లక్ష్యం


శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న సీడీపీవో

వాంకిడి: చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యనం దిచడమే లక్ష్యంగా ప్రభుత్వం అంగన్‌వాడీలను ప్రీ ప్రైమరీ స్కూల్‌గా తీర్చిదిద్దిందని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో రెబ్కా అన్నారు. మంగళవారం మండలంలోని బంబార రైతువేదికలో అంగన్‌వాడీ టీచర్లకు నిర్వహించిన ప్రీస్కూల్– 2024 అంశా లపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈసంద ర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లల సామాజిక, శారీరక భావోద్వేగాభివృద్ధి జరగాలంటే స్వేచ్ఛా యుత వాతావరణంలో ఆటపాటల ద్వారా విద్యన భ్యసించాలన్నారు. అంగన్‌వాడీలు, సూపర్‌వైజర్లు పిల్లలను ఆకర్షించేలా విద్యా బోధన ఎలా చేయా లనే అంశాలను వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కళావతి, లత, భారతి, కుమారి, తౌఫిక్, పోషన్ అభియాన్ మండల సమన్వయకర్త లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

భరోసా సెంటర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి


ఎస్పీ శ్రీనివాసరావుకు మొక్క అందజేస్తున్న భరోసా సెంటర్ సిబ్బంది

ఆసిఫాబాద్అర్బన్: బాధితులు భరోసా సెంటర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో ఎస్పీని భరోసా సెంటర్ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజే శారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. బాలిక లు, మహిళలపై జరిగే లైంగిక నేరాలను అదుపు చేసేందుకు, మహిళలకు సహాయ సహకారాలు అం దించేందుకు పోలీసుశాఖ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసు సేవలు, కౌన్సిలింగ్, వైద్య, న్యాయసేవ లను అందించడం జరుగుతుందన్నారు. బాధితు లు ఎవరైనా ఉంటే భరోసా సెంటర్ ద్వారా సహాయ సహకారాలను పొందవచ్చన్నారు.

ఏజెన్సీ రైతులకు రైతుభరోసా అందించాలి


వ్యవసాయాధికారికి వినతిపత్రం అందజేస్తున్న జాలింషా

ఆసిఫాబాద్: ఏజెన్సీ ప్రాంతంలో వ్యవసాయం చేసే రైతులకు రైతుభరోసా అందించాలని ఆదివాసీ రైతు సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు జాలిషా కోరారు. మంగళవారం వ్యసాయాధికారులు, రైతు అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించగా.. జన్కాపూర్ రైతువేదికలో వినతిపత్రం అందజే శారు. ఏజెన్సీ రైతులకు రైతుభరోసాలో కోత విధిం చొద్దన్నారు. మెట్టభూములు అధికంగా ఉండడం వల్ల నీటి వసతి లేక వర్షాధార పంటలపై ఆధార పడి వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నట్లు ప్రభుత్వం గిరిజన రైతులను ఆదుకోవాలని కోరారు.

అ'పూర్వ' సమ్మేళనం



కాగజ్‌నగర్ రూరల్: పట్టణంలోని తిలక్‌నగర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల 2003– 04 ఏడో తరగతి బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాప కాలను గుర్తు చేసుకున్నారు. యోగక్షేమాలు తెలుసుకొని సందడిగా గడిపారు. చదువు చెప్పిన ఉపా ధ్యాయులను సత్కరించి, జ్ఞాపిక అందజేశారు.

వాణిజ్య పంటకే జై..

- పత్తి వైపే పరుగులు
- అధిక దిగుబడి వస్తుందని నమ్మకం
- 95 శాతం విత్తనాలు నాటడం పూర్తి

ఎన్నో ఏళ్ల నుంచి పత్తి పండిస్తున్న రైతులు ఈసారి కూడా అధికంగా పత్తి పంటనే వేశారు. రైతులు పత్తి పంట వైపే పరుగులు తీస్తున్నారు. ఆర్థికంగా ఎంతో కొంత లాభం పత్తి వల్ల జరుగుతుందని భావించిన రైతులు ఈసారి కూడా పత్తి పంటనే పండిస్తున్నారు. ఇతర పంటలను అంతర పంటలుగానే సాగు చేస్తున్నారు.


పత్తి విత్తనాలు విత్తుతున్న కూలీలు

కెరమెరి: ఆహార ధాన్యాలను పండించాలని, పత్తి పంటను తగ్గించాలని అధికారులు సూచనలు రైతుల చెవిన పడడం లేదు. దీంతో గత సంవ త్సరం కంటే అధిక మంది రైతులు పత్తి పంటను సాగు చేస్తున్నారు. ఈఏడాది పత్తి పంట సాగు చేసేందుకు రైతులు మొగ్గు చూపుతున్నారు. మండ లంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ లెక్కల ప్రకారం మొత్తంలో 8196 మంది రైతులు ఉన్నారు. 29వేల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు. ఇం దులో 24వేల ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నారు. గతే డాది కంటే ఈసారి 2 వేల ఎకరాల్లో పత్తి వేశారు. ఎకరాకు 7 నుంచి 10 క్వింటాళ్ల పై చిలుకు దిగుబడి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. కందులు, పెసర, నువ్వులు, మినుములు పంటలు పండిస్తే ఎకరాకు దిగుబడి 2 క్వింటాళ్లకు మించడం లేదని వాపోతున్నారు. అందువల్ల పెట్టుబడులు కూడా రాకా అప్పుల పాలవుతున్నామంటున్నారు.

పత్తి విత్తనాలు మార్కెట్లోకి..

రైతులు పత్తి పంటతో పాటు ఆహార ధాన్యాలు పం డించాలని ప్రభుత్వం, అధికారులు ఎంతో ప్రచా రం చేశారు. కానీ రైతులు పత్తి పంటకే జై కొడుతు న్నారు. ఇప్పటికే ఎరువుల షాపుల్లో అనేక రకాల పత్తి విత్తనాలు దర్శనమిస్తున్నాయి. ఈఏడా ది మృ గశిర వట్టిపోగా.. ఆరుద్ర నుంచి వర్షాలు పడుతుం డడంతో ఇప్పటికే 95 శాతం మంది రైతులు పత్తి విత్తనాలు వేశారు. అక్కడక్కడ చిన్నచిన్న మొలక లు రావడంతో ఎరువులు విపరీతంగా కొనుగోలు చేస్తున్నారు. గత కొద్ది రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో రైతులు విత్తనాలు విత్తే పనిలో నిమగ్నమవుతున్నారు.

ఇతర పంటలు పండవు



ఇక్కడ ఉన్న భూముల్లో వర్షాధార పంటలు మాత్రమే పండుతాయి. వేరే పంటలు వేస్తే మార్కెట్లో అంతగా డిమాండ్ ఉండదు. కనుక పత్తి పంట వేస్తాం. అంతర పంటగా కందులు, మినుములు కూడా వేస్తాం.

– రాయిసిడాం జంగు, హట్టి

పంట మార్పిడి చేయాలి



ప్రతీ సంవత్సరం ఒకే పంటను వేయడం వల్ల పంటల్లో దిగుబడి బాగా వస్తుంది. కావున సంవత్సరం వేసే పం ట మరో సంవత్సరం వేయవద్దు. ఈ విషయాలపై రైతు లకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూనే ఉన్నాం. ఎక్కువగా పత్తి పంటనే పండిస్తారు.

– గోపీకాంత్, ఎంఏవో, కెరమెరి

ఎస్సీ, బీసీ రైతులకు పట్టాలు ఇవ్వాలి


వినతిపత్రం ఇస్తున్న రైతులు

రెబ్బెన: సోనాపూర్‌లో భూసమస్య పరిష్కరించి, ఎస్సీ, బీసీ రైతులకు పట్టాలు ఇవ్వాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులుగౌడ్ కోరారు. మంగళవారం తహసీల్దార్ జ్యోత్స్న, తిర్యాణి ఎఫ్ఆర్‌వో శ్రీనివాస్‌కు వినతిపత్రాలు అం దించారు. ఆయన మాట్లాడుతూ 40 ఏళ్లుగా ఎస్సీ, బీసీ వర్గాలకు చెందిన రైతులు ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్నారని తెలిపారు. ఆరు నెలల క్రితం రెవెన్యూ అధికారులు జరిపిన సర్వేలోనూ ప్రభుత్వ భూమిగానే రికార్డులో చేర్చారన్నారు. సర్వే నం.12, అసైన్డ్ సర్వే నం.315 లోని భూమిని ధ్రువీకరించి పహాణీలు, పట్టాలు మంజూరు చేశా రని పేర్కొన్నారు. ఫారెస్టు, రెవె న్యూ శాఖల మధ్య సమన్వయ లోపంతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ నోటీసులు జారీ చేయడం సరికాదన్నారు. ప్రతీ రైతుకు ఐదెకరాల పట్టా ఇస్తూ శాశ్వత పరి ష్కారం చూపాలని కోరారు. రైతులు మధుకర్‌గౌడ్, వెంకటేశ్, హనుమంతు, మహేశ్, అనిల్, సాయి, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ఎంపిక జాబితా విడుదల

ఆసిఫాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని తెలం గాణ మోడల్ స్కూల్ 7, 8వ తరగతుల రెండో జాబితా, 9, 10వ తరగతుల మొదటి జాబితా విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 7వ తరగతిలో 6 సీట్లు, 8వ తరగతిలో 7 సీట్లు, 9వ తరగతిలో 3 సీట్లుకు, 10వ తరగతిలో 1 సీటుకు సంబంధించిన జాబితా విడుదల చేసి నట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 28లోగా ధ్రువపత్రాల పరిశీలనకు హాజరు కావాలని సూచించారు.

మత్తు రహిత సమాజం నిర్మించాలి



మాట్లాడుతున్న సివిల్ జడ్జి యువరాజ

ఆసిఫాబాద్‌రూరల్: మత్తు రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయా లని జిల్లా సివిల్ జడ్జి యువరాజ అన్నారు. మం గళవారం జిల్లా కేంద్రం లోని బాలికల ఉన్నత పాఠ శాల విద్యార్థులకు వ్యాసర చన, ఉపన్యాస, చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. మత్తు పదార్థాల వల్ల రోజు రోజుకూ నేర ప్రవృత్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో లీగల్ కౌన్సిలర్ అంజనీ దేవి, ప్రిన్సిపాల్ శ్రీనాథ్, కనకయ్య, ఎస్సై సాగర్, న్యాయ వాదులు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కొమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా :
9010608462
Office mail : knrjagati@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
కొమురంభీం ఆసిఫాబాద్ : తిరుపతి, ACO - 7997958206
సిర్పూర్ కాగజ్‌నగర్ : కె.సాయికుమార్, S.R. - 7672055661
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899